

వి.రాజారామమోహనరావు

రోజూ సాయంత్రం నీరెండ ఆ ఎదురింటిని అందంగా పెయింట్ చేస్తుండేది. నేనూ నరసింహం వండుకుతింటూ, ఆ ఇంటి కెదురుగా రూమ్‌లో వుంటున్న రోజులవి. ఎకౌంటెన్సీ పుస్తకాల తలనొప్పికి రిలీఫ్‌గా సాయంత్రం పూట డాబా మీద కొచ్చేవాణ్ణి.

మా డాబా పక్కన వో పాకుంది మా వీధికి ఆపాకే ఆఖరి యిల్లు. మెట్ల మీంచి డాబా మీదకి వస్తుంటే ముందు ఆ పాకే కనపడేది. కాస్సేపు డాబా మీద అటూ ఇటూ పచార్లు చేశాక పిట్ట గోడమీద కూచుని రోడ్డుని, ఎదురింటినీ చూట్టం తప్ప మరేం కాలక్షేపం వుండేది కాదు. బజార్లోకి ఎక్కడికేనా వెడదామంటే తిరిగి రావటం ఆలశ్యమవుతుందని ఎకౌన్‌టెన్సీ పుస్తకాలు భయపెట్టేవి.

డాబా మీంచి ఎదురింటి ఆవరణమంతా కనపడేది. బిల్డింగే పెద్దది. అలాంటివి మరో రెండు బిల్డింగులు కట్టుకునేంత కాంపౌండ్. ఖాళీ జాగా కనపడనీయకూడ దన్నట్టు పెంచారు గార్డెన్‌ని.

చిన్న లాన్....పచ్చగా మెరిసే గడ్డి గాలి కదిలినపుడు కనపడే పూలరంగులు. గేట్ దగ్గరనుంచి బిల్డింగ్ వరకూ బద్ధకంగా పరుచుకున్న గ్రావెల్. నీరెండ వీటన్నిటి మీద నడుస్తూ కదిలేది. అదే రోజూ నేను చూసే పెయింటింగ్.

ఇంత ఎండ ఆ తోటని వదిలేసి వెళ్ళటానికి సిద్ధ మయేటప్పుడు ఇంట్లోంచి బైటకొచ్చేవాళ్ళు. ఆయనతో కొద్దిగా పరిచయం వుంది నాకు. కనపడినప్పుడు విష్ చేసుకునే పరిచయం.

నరసింహం రూమ్‌లో వుండటమే తక్కువ. ఒకవేళ వున్నా ఏదో పుస్తకం పుచ్చుకునేవాడు. ఎక్కువగా మాట్లాడే తత్వం కాదు వాడిది. వాడు బాగా యిష్ట పడే పుస్తకాలు కొన్నుండేవి. అవి పుచ్చుక్కూచుంటే ఈ లోకంలో వుండే వాడు కాదు. కష్టపడి కబుర్లలోకి దింపుదామన్నా వాడు మాట్లాడే పద్ధతి జిడ్డుగా వుండేది. సినిమాల గురించి మాట్లాడినా సిగరెట్ల గురించి మాట్లాడినా వర్గదృష్టి, సామాజిక విలువలు అంటూ తన ధోరణిలోకి లాగేశే వాడు. అందుకని వాడితో కబుర్లన్న సరదాని చంపుకోక తప్పలేదు నాకు.

ఓ రోజు సాయంత్రం నరసింహం డాబా మీద కొస్తే రోజూ నేను చూసే ఎదురింటి అందాన్ని చూపించాను.

ఎదురింటాయన ఆవిడా వచ్చి లాన్‌లో కూచోటం. కాసేపు వాళ్ళ మూడేళ్ళ పాపతో ఆడుకోటం....ఆయా తెచ్చిన టీ కబుర్లతో, నవ్వుల్తో తాగటం....యివన్నీ నరసింహం చూశాక....'ఎలా వుంది....' అన్నాను.

'బావుంది....' అన్నాడు. బావుందన్న మాటలో మూడక్షరాలు ఎందుకున్నాయిరా భగవంతుడా అన్నంత ము_క్త సరిగా అన్నాడు. నేను రోజూ చూసే అందాన్ని పాడలా బావుందని ము_క్తసరిగా. పొడిగా కుదించేయటం నాకేం బావుండలేదు.

ఫేమిలీ లైఫ్ కూడా యాంత్రికంగా మారిపోతున్న యీ రోజుల్లో ఎదురింటి వాళ్ళు అలా రోజూ కొంత ప్రైము కులా సాగా గడపటానికి ఏర్పరచుకోటం. అలా వుండగలుగుతోండటం నన్ను బాగా ఆకర్షించాయి. ఇది నరసింహం దృష్టికి కూడా వచ్చింది.

మాసిన బొంతలా చంద్రయ్యుంటే దానిమీద అతుకులా వుంటుంది చంద్రయ్య పెళ్ళాం. మనిషిని చూడగానే రోగిష్టిదని తెలిసిపోతుంది. సీకు పట్టిన ముఖం ఎండలో మెరుస్తోంది. కళ్ళ కింద నీడల్లోకి ఎండ వెళ్ళలేక పోతోంది.

అన్ని తిట్లు తిడుతున్నా చంద్రయ్యని బతిమాలి మరీ అన్నం పెట్టింది. చంద్రయ్య పాక గుమ్మంలో కూచుని అన్నం తింటుండగా లోపల్నించి పాకుతూ పసిపిల్లాడొచ్చాడు.

---

దుఃఖమనేది గొప్పవారికో మాదిరీ బీదవారికింకో మాదిరి వుంటుందా? అంతస్థుల విషయంలోనే కాక దుఃఖం విషయంలో కూడా బీదవానిది చివరి మెట్టేనా? !

---

తేవాలని మరోసారి ప్రయత్నించి చూశాను.

ఈ లోగా మా డాబాపక్క పాక ఆసామి చంద్రయ్య వచ్చాడు. చంద్రయ్య రిక్షా తొక్కుతాడు. బండిని పాక బైట పెట్టి లోపలికెళ్ళాడు. నరసింహం దృష్టి అటువేపు వుండటం వల్ల నేనూ చూశాను. పాక కప్పుని దాటుకుని కాస్సేపు చంద్రయ్య కేకలు వినపడ్డాయి మాకు. మేం చూస్తుండగానే రుసరుసలాడుతూ చంద్రయ్య పాక బైట కొచ్చాడు.... వెనకాలే పెళ్ళాం

చంద్రయ్య కాస్సేపు వాణ్ణెత్తుకున్నాడు. బీడీ కాల్చుకున్నాడు. పిల్లాణ్ణిచ్చి వెళ్ళేటప్పుడు ఆకాశం వెలిగేంత సంతోషం కాక పోయినా మొత్తానికి ముఖం మాడ్చుకు మటుకు వెళ్ళలేదు.

రిక్షా తీసుకుని వెళ్ళిపోతున్న చంద్రయ్యతో పాటు నా చూపు ఎదురింటి గేట్ వరకూ వెళ్ళిం. అప్పుడే ఎదురింటాయన ఏదో జోక్ చేసి నవ్వుతున్నాడు.... ఆవిడగాలికి వూగే సన్నటి తీగలా గలగలా నవ్వింది.

నేను మళ్ళీ అడక్కుండానే నరసింహం వాళ్ళ ప్రసక్తి తీసుకొచ్చాడు. చివరికి అసలు అందమంతా ఎదురింటి తోటలో వాళ్ళ ప్రవర్తనలో కన్నా నా ఆలోచనలో వుందన్నాడు. నాకు తెలియకుండానే నాలో ఆ అప్పర్ క్లాస్ లైఫ్ మీద కోరికుందన్నాడు. నిజంగా భార్యాభర్తల మధ్య అనురాగమే నన్ను ఆకర్షించి వుంటే పక్కపాక చంద్రయ్య బతుక్కూడా నన్ను ఆకర్షించి వుండాలన్నాడు.

మనుషుల ఆర్థిక స్థితిగతుల్లో తేడాలున్నా దుఃఖం సంతోషం అందరి మీద చూపించే ప్రభావం మటుకు వొకలాగే వుంటుందన్నది నా ఉద్దేశం ఈ విషయం నరసింహం వొప్పుకోడని నాకు తెలుసు. అందుకనే వాడితో వాదించకుండా ఎందుకొచ్చిన గొడవలే అని వూరుకున్నాను.

నేను నరసింహం ధ్యానలోంచి తేరుకుని ఎదురింటి వేపుచూశాను. అప్పుడే పాపని నడిపించు కుంటూ లాన్‌లోకి వస్తోందావిడ .... నిండుగా నెమ్మదిగా నడుస్తోంది.

*　　*　　*

ఆ వార్త నన్ను చేరగానే ముందు నమ్మలేక పోయాను. అందమైన నా పెయింటింగ్ మీద ముద్దగా రంగు వొంపింది ఆవార్త. ఎదురింటి లక్ష్మీపతిగారి భార్యని ఆ పురిటి గండం నుంచి ఊళ్ళోని చాలా మంది డాక్టర్లు ఎంతో ప్రయత్నం చేసికూడా బతికించలేక పోయారు.

ఊళ్ళో పలుకుబడి డబ్బుతో పాటు వో మిల్లూ వుందేమో లక్ష్మీపతి గార్కి రెండు రోజులు ఎదురింటి నిండా హడావిడే. వచ్చేవాళ్ళు వెళ్ళేవాళ్ళు....వాళ్ళలో చాలామంది ఫార్మాలిటీ కార్ల మీద వచ్చారు పరామర్శకి.


నా ఎకౌంటెన్సీ పరీక్షల గొడవలో యిది పెద్దగా పట్టించు కోకపోయినా బాధ మటుకు కలిగింది. హడావిడి తగ్గాక వో సారి వెళ్ళి ఎదురింటాయన్ని పలకరించి రావాలను కున్నాను.

నాలుగోరోజుకి హడావిడి పూర్తిగా కాక పోయినా చాలా వరకూ తగ్గింది. రోజూ సాయంత్రం ఎవరో ఒకాయన మటుకు రెగ్యులర్‌గా వచ్చి చీకటి పడే వరకు వుండి వెళ్ళేవాడు.

ఎప్పుడూ గడ్డం కూడా మాయనీయని లక్ష్మీపతిగారు మాసిన బట్టల్లో కన పట్టం మొదలెట్టారు.

రేపేనా వో సారి వెళ్ళిరావాలనుకున్నాను. ఎలా పరామర్శించాలనీ తెలియని అయోమయం నా వుద్దేశాన్ని వాయిదావేస్తూ వచ్చింది.

ఆ రోజు అర్ధరాత్రి మా డాబా పక్కపాక రోజు కన్నా గట్టిగా మూల్గింది. డాక్టరు వచ్చాడో లేక డాక్టరు లాంటి




కాంపౌండరేనా వచ్చాడో లేదో ఆ పాకలో చీకటే సాక్ష్యం చెప్పాలి. మొత్తానికి మర్నాటి మధ్యాన్నానికి మా వీధికి మరో చావు వార్త తెలిసింది. చంద్రయ్య పెళ్ళాం చచ్చిపోయింది

నరసింహం వూళ్ళో లేడు. సాయంత్రం డాబా మీద కెడితే యిబ్బందిగా అనిపించింది ఇంకా లక్ష్మీపతి గారింటికి రోజూ ఒకళ్ళోయిద్దరో వచ్చి వెడుతూనే వున్నారు. ఆరోజు నేను గమనించిందేమిటంటే రోజూ చీకటి పడగానే చంద్రయ్య పాకలో మినుకుమినుకు మని వెలిగే కిరసనాయిలు దీపం ఆ రోజు బాగా చీకటి పడేవరకూ వెలగలేదు.

లక్ష్మీపతి గారింటికి వెళ్ళాలనుకుంటూ మరో రెండు రోజులు గడిపేశాను. చంద్రయ్య భార్య పోయి రెండో రోజు. తెలతెలవారుతుండగా నరసింహం వూర్నించొచ్చాడు. వాడికి తలుపు తీయటానికి వెళ్ళిన నాకు చంద్రయ్య కనిపించాడు. వూసలు జారి పోయిన పాములా రిక్షా నడిపించుకెడుతున్నాడు.

"ఏమిటిరా....అలా చూస్తున్నావు." అన్నాడు నరసింహం.

చంద్రయ్య భార్య పోయి రెండు రోజులు కూడా కాలేదని చెప్పాను. నరసింహం కొంచం సేపు బాధ పడ్డాడు. చంద్రయ్య మాకు తరచుగా రిక్షా కట్టేవాడు. "చంద్రయ్యని పలకరించావా...." అనడిగాడు తర్వాత నరసింహం.

ఏమనాలో తోచలేదు. సాయంత్రం ...గోలాగ లక్ష్మీపతిగార్ని, చంద్రయ్యని ...కరించాలనుకున్నాను.

సాయంత్రం ఆఫీసు నుంచి రూము ...చ్చాక ముఖం కడుక్కుని బైలుదేరాను. ...యిమిడు లక్ష్మీపతిగారు బైటికెళ్ళటం ...నేసి నట్టుంది.

నన్ను చూడగానే...."రండి... రండి" అన్నారు లక్ష్మీపతిగారు. రోజూ సాయంత్రం వచ్చి కూచునే ఆయన పక్కనే వున్నాడు. కాస్సేపు మాటలేం సాగలేదు మా మధ్య.

పక్క...న్నాయన తన స్నేహితుడని ఆయనే ప్రస్తుతం మిల్లు వ్యవహారమంతా చూసి పెడుతున్నాడని లక్ష్మీపతిగారు చెప్పారు.

అరగంట కూచున్నా అయిదారు మాటలన్నా ఎక్కువ మాట్లాడలేక పోయాను. లక్ష్మీపతిగారిలో నిరుత్సాహం కొట్టొచ్చినట్టు కనపడుతోంది. ఆయనమళ్ళీ మామూలుగా మిల్లు వ్యవహారాల్లో పడితేనే ఈ బాధ నుంచి తేరుకోగలరనిపించింది.

ఇంక లేచొచ్చేముందు ఆనే అన్నాను పరామర్శ అలవాటులేక ఆ విషయాన్నే కొంచం అవకతవకగా .. "మీరిలా బెంబేలు పడితే ఎలా....అన్నీ తెలిసిన వారు....పెద్ద షాకే అనుకోండి ..ఏం చేస్తాం—" అన్నాను. అలా అంటుండగానే చంద్రయ్య గుర్తొచ్చాడు.

"చంద్రయ్య చూడండి....ఎలా తన పనిలో పడ్డాడో...." అన్నాను. లక్ష్మీపతిగారు దానిమీద ఏదేదో అన్నారు లక్ష్మీపతిగారి స్నేహితుడు చంద్రయ్య ఎవరూ అనడిగితే ఆయనే సమాధానం చెప్పారు.

నేను లేచి వచ్చేస్తోంటే లక్ష్మీపతిగారి స్నేహితుడు కూడా లేచాడు. ఇద్దరం కలిసి గేటువరకూ వచ్చాం. వస్తుండగా జరిగిన మాటల్లో ఆయనన్నాడు.

"చంద్రయ్య విషయం మీరు చెప్పింది నిజమే అనుకోండి. అయినా రిక్షావాడిని మా వాడిని ఒకేలా అంచనా వేస్తే ఎలా చెప్పండి. మావాడు గడిపిన లైఫ్ మీకు తెలియదు గాని మిసెస్‌ని ప్రాణం క్రింద చూసేవాడు. చంద్రయ్యంత తేలిగ్గా మా వాడు ఎలా కోలుకో గలడు చెప్పండి." అన్నారు.

అలా ఆన్న ఆయన మాటలు నన్ను కొంచం మందలించి నట్టుగా వున్నాయి. నాకేమనాలో తెలియలేదు. భార్యపోయిన బాధ చంద్రయ్యకి లక్ష్మీపతిగార్కి సమానమే అన్న వుద్దేశం నాలో చూచాయగా వు..., లక్ష్మీపతిగారి స్నేహితుడి మాటలు విన్నాక అది బలపడింది.

లక్ష్మీపతిగార్కి అవకాశం వుంది. కాబట్టి తీరుబడిగా కూచుని బాధపడగలుగుతున్నారు. చంద్రయ్యకి ఆ అవకాశం లేదు.

బాధ, సంతోషం అనుభవించటానికేనా మరిచి పోటానికేనా జీవిత స్థితి గతులు చుట్టూ పరిసరాలు చాలావరకు తోడ్పడతాయన్న మాట అనిపించింది.

నరసింహం గుర్తొచ్చాడు. వాడి మాటలు వాడి ధోరణి నిజమే అనిపించింది వో క్షణం.